మిస్సింగ్ అంటూ పోస్టర్లు.. షాక్ అయిన డ్రైవర్

హైదరాబాద్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త: విధులకు రావడం లేదని కారణంతో ఓఇంటి యజమాని కారుడ్రైవర్ కనిపించడం లేదని పోస్టర్లు వేసిన ఘటన హైదరాబాద్‌లో జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అమలాపురానికి చెందిన రామకృష్ణ సోమాజిగూడలోని వైష్ణవి వెంచర్స్‌లో 16ఏళ్లుగా డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 2న బంధువు మృతి చెదండటంతో సెలవు పెట్టి స్వగ్రామానికి వెళ్లాడు. పదిరోజులైనా పనికి రాకపోవడంతో యజమాని నళిని ఆమె అల్లుడు ప్రకాశ్‌లు పలుమార్లు ఫోన్ చేసి పనికి రావాలంటూ ఒత్తిడి చేశారు. స్వగ్రామంలో పరిస్థితుల కారణంగా తాము హైదరాబాద్‌కు రాలేకపోతున్నామని డ్రైవర్ వేడుకున్నా యజమాని కనికరించలేదు. ఆదేవిషయంపై కోపంతో డ్రైవర్ కనిపించడం లేదని యాదగిరినగర్‌తోపాటు ,పలు ప్రాంతాల్లో యజమానులు పోస్టర్ వేయించాడు. నగరానికి తిరిగి వచ్చిన రామ కృష్ణ పోస్టర్లను చూసి కంగుతిన్నాడు. ఇందేంటని వారికి ఫోన్ చేయగా ఏం చేసుకుంటావో చేసుకోమని దురుసుగా ప్రవర్తించినట్లు డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో బాధితుడు జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. అయితే నళిని కుటుంబంతో తమకు ప్రాణహాని ఉం దని గతంలోనూ తమపై దురుసుగా ప్రవర్తించారని రామకృష్ణ భార్య ఆవేదన వ్యక్తం చేశారు.

నెలలు గడుస్తున్న ఆసుపత్రుల్లో డైట్ బిల్లులు చెల్లించడం లేదు

ఇబ్బందులు పడుతున్నా సదరు డైట్ కాంట్రాక్టర్లు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెబతున్నది ఒకటి.. చేస్తుంది మరోకటి.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం కోసం వచ్చే రోగులకు, వైద్యులకు అందించే డైట్ కాంట్రాక్టర్లకు దాదాపు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 50కోట్లపైగా డైట్ బిల్లులను చెల్లించాల్సి ఉందని ఆయా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డైట్ కాంట్రాక్టర్లు వాపోతున్నారు. ప్రభుత్వ ఆసుప త్రుల్లో దాదాపు సుమారు ఆరునెలలు పైగా డైట్ కాంట్రాక్టర్లకు డైట్ బిల్లులన మంజూరు చేయక పోవడంతో అప్పులు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. సకాలంలో తీసుకువచ్చిన డబ్బులకు వడ్డీలు చెల్లించని పరిస్థితి కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం రోగులకు ఉదయం టిఫిన్,మధ్యాహ్నం భోజనం,రాత్రి డిన్నర్‌తో పాటు వైద్యులకు కూడాటిఫిన్స్ ,రెండుపూటలు భోజనం అందచేస్తున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 100పైగా బెడ్‌లు ఉన్న ఆసుప త్రులు 122ఉండగా, 100 నుంచి 500లోపు ఉన్న ఆసుపత్రులు 53 ఉన్నాయి. 500 వందలనుంచి 1000పైగా బెడ్స్ ఉన్న ఆసుపత్రులు 15 ఉన్నాయి. ప్రతిరోజు190 చిన్నచితక, ఆసుపత్రుల నుంచి, మొదలుకుని పెద్ద ఆసుపత్రులల్లో రోగులకు భోజనంతో పాటు టిఫిన్లు అందచేస్తున్నట్లు కాంట్రాక్టర్లు తెలిపారు.గాంధీఆసుపత్రి, నీలోఫర్, ఉస్మానియా ఆసుపత్రి, సరోజని కంటి ఆసుప త్రి,చెస్ట్‌ఆసుపత్రి,ఇఎన్‌టి,సుల్తాన్‌బజార్ ప్రసూతి,పేట్లబుర్జుజెజ్జి ఖానా ఆసుపత్రి, 33జిల్లా ఆసుపత్రులు,ఏరియాఆసుపత్రుల్లో వైద్యం కోసం చికిత్స పొందుతున్న రోగులకు టిఫిన్స్,భోజనం,డిన్నర్ అందిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా హైప్రోటిన్ డైట్‌ను రోగులకు అందిస్తున్నామన్నారు.సుమారుగా ఆరునెలలపైగా 33 జిల్లా ఆసుపత్రులతోపాటు ప్రధాన ఆసుపత్రులల్లో డైట్ కాంట్రాక్టర్లకు డైట్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నట్లు వాపోతున్నారు.సకాలంలో తమకు డైట్ కాంట్రాక్ట్‌బిల్లును తెలంగాణ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు,వైద్యప్రిన్సిపల్ సెక్రటరీలు మంజూరు చేసే విధంగా ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ చేయాలని డైట్‌కాంట్రాక్టర్లు కోరుతున్నారు. బిల్లులు రాకపోవడంతో దిన,దిన గండంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రెసిడెన్షియల్ కాలనీల్లో అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టడం సరికాదు

జిహెచ్‌ఎంపి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదు

మాజీ ఎంపి వి.హనుమంతరావు ఫైర్

హైదరాబాద్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త: అంబర్‌పేట్ డిడికాలనీలో నివాసగృహాలు, స్కూళ్లు కాలేజీలు ఉన్నచోట అల్యూమినియం ఫ్యాక్టరీని నిర్మాణాలు చేపడుతుంటే జిహెచ్‌ఎంసి అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జిహెచ్‌ఎంసి, టౌన్‌ప్లానింగ్ అధికారులు ఈఅక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. జిహెచ్‌ఎంసి అధికారులకు తాను స్వయంగా పదిరోజుల క్రితం వెళ్లి ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఈఫ్యాక్టరీ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలన్నారు. ఇలాంటి గృహసముదాయాల మధ్య నిర్వహించడం వల్ల అగ్నిప్రమాదాలు, సౌండ్ పొల్యూషన్‌తో స్కూల్, కాలేజీల్లోని విద్యార్థులు ఇబ్బం దులు పడతారని కాబట్టి జిహెచ్‌ఎంసి అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

సినిమా మేనేజర్‌ను బెదిరించి ఆభరణాలు చోరీ

హైదరాబాద్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త: హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు సినిమా మేనేజర్‌ను కిడ్నాప్ చేయడానికి యత్నించారు. పోలీసులు వివరాలు ప్రకారం.. సినిమా మేనేజర్ మేడి కొండ హరీష్ శ్రీనర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. కాగా ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆయన ఇంటికి వచ్చారు. వారిరువురు మారణాయుధాలు చూపిస్తూ హరీష్‌ని చంపేస్తామని బెదిరించారు. అనంతరం అతన్ని బలవంతంగా ఆటోలో కూర్చోబెట్టుకుని ఎస్‌ఆర్ నగర్ వైపు తీసుకెళ్లారు. ఈ క్రమంలో హరీష్‌వారి నుం చి తప్పించుకోవడంతో దుండగులు ఇద్దరు అతని బంగారు ఆభరణాలు, సెల్‌ఫక్షన్లతో పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పంజాగుట్ట పోలీసులు తెలిపారు.

కిడ్నాపైన పసిపాప దొరికింది

కిడ్నాప్ గురైన పసిపాపను అప్పగిస్తున్న పోలీసులు

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు నెలల పాప కిడ్నాప్ సుఖాంతమైంది. సిసిపుటేజ్ ఆధారంగా కిడ్నాప్‌నకు పాల్పడ ఓ మహిళతోపాటు యువకుడిన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఉప్పుగూడ రైల్వే స్టేషన్ నుంచి వేరొక ప్రాంతానికి తరలిస్తున్న సమయంలో ఇద్దరిని నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కిడ్నాప్ చేసిన మహిళ మహారాష్ట్ర,యువకుడు జార్ఖండ్ ప్రాంతానికి చెందిన వారుగా అఫ్జల్‌గంజ్ పోలీసులు తెలిపారు. ఎట్టకేలకు చిన్నారి పసిపాప కిడ్నాప్ మిస్టరీని ఛేదించడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు

హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసిన సంఘటన చందానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. నిందితుల నుంచి 4 తులాల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనాలను, కొంత నగదును స్వాధీనం చేసుకున్నారు. మాదాపూర్ డీసీపీ శిల్పవలి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 23న రాత్రి చందానగర్ పీజేఆర్ స్టేడియం వద్ద ఒంటరిగా నడుచుకుంటూ వెడుతున్న మహిళ మెడలో నుంచి బంగారు ఆభరనాలను దొంగిలించిన సంఘటనపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గాలింపులు జరిపి సంగారెడ్డి జిల్లాలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న సంగమేశ్వర్ అలియాస్ వర్జిత్(22) ఈ స్నాచింగ్‌కు పాల్పడిన విషయాన్ని గుర్తించి అరెస్టు చేయడం జరిగిందన్నారు. నిందితుడు సంగారెడ్డిలో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బును సంపాదించాలనే దురాశతో ఇటువంటి దొంగతనాలకు పాల్పడడం, జల్సాలకు అలవాటు పడి చైన్ స్నాచింగ్‌కు పాల్పడడం ప్రారంభించారన్నారు. నిందితుడి నుంచి 4 తులాల బంగారు ఆభరణాలు, పల్సర్ ద్విచక్ర వాహనాలు, మొబైల్ ఫోన్‌లు, కొంత నగదును సీజ్ చేసినట్లు వివరించారు.

హైదరాబాద్ వార్త

ఒక్కోపనికి ఒక్కోరేటు

- అవినీతికి అడ్డాగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలు
- నేరుగా వెళితే కొర్రీలతో కాలయాపన
- దళారుల ద్వారా అయితే గంటల్లో పనిపూర్తి
- అవినీతికి కళ్లెం వేయాలంటున్న వినియోగదారులు

హైదరాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: నగరంలోని రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో అవినీతికి అడ్డుఅదుపు లేకుండా పోతుంది. నేరుగా వెళ్లిన వారి రిజిస్ట్రేషన్లను చేయని అధికారులు దస్తావేజులేఖరులు తెచ్చే రిజిస్ట్రేషన్లను వెంటనే చేస్తున్నారని పలు వ ర్గా ల ఆరోపిస్తున్నారు. దాంతో ప్రజలు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, దాంతో దళారులు అదునుగా భావించి అధికంగా వారి ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారని, ఈ వ్యవహారం బహిరంగ రహస్యం అయినప్పటికి ఉన్నాతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. వివాహ రిజిస్ట్రేషన్‌కు 250 అధికారిక ఫీజు చెల్లించాల్సి ఉంటే, ఈలేఖరులు సుమారు రూ.1500 నుండి రూ.2000 వరకు వసూళ్లు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నేరుగా వెళ్లే వారికి ఏదో ఒక సాకు చెప్పి తిప్పి పంపడం వల్ల తప్పక వీరిని ఆశ్రయించాల్సి వస్తోందని ప్రజలు వాపోతున్నారు.



ఇవేకాక వాల్యువేషన్ సర్టిఫికెట్, ఈసీ ఇలా ఏం కావాలన్నా వీరినే ఆశ్రయించేలా చేయడం అధికారుల వ్యవహార తీరులో అర్థమౌతుందని ఆరోపిస్తున్నారు. దాంతో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో దళారులదే హవా నడుస్తుంది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో దళారీ వ్యవస్థను రద్దుచేసినప్పటికి వారి హవానే కొనసాగుతుంది. దీంతో సాధారణ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఎన్నో సౌక ర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వ ప్రచారం చేస్తున్నా ,అవి క్షేత్రస్థాయిలో అమలు కాలేకపోతున్నాయి. రిజిస్ట్రేషన్ కోసం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునే వీలుంది. కానీ ఆన్‌లైన్ దరఖాస్తులను పరిశీలిచేనాధుడే లేడు. రిజిస్ట్రేషన్ కావాలంటే లేఖరులే అన్నీ తామై వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పొరపాటున రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి దరఖాస్తు పట్టుకుని వెళితే, అక్కడ సిబ్బంది అదిలేదు, ఇదిలేదు అంటూ నానా కొర్రిలు పెట్టి వెన క్కి పంపిస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. తప్పని పరిస్థితుల్లో దళారులకు అధికమెత్తం చెల్లించి తమ రిజిస్ట్రేషన్‌లు చేయించాల్సి వస్తుందని సామాన్యులు వాపోతున్నారు. ఇదంతా ఎందుకులే లేఖరులకు ఇస్తే అంతా వాళ్ళే చూసుకుంటారన్న ఆలోచనను దరఖాస్తు దారులకు కల్పిస్తున్నారని ఆరోపనలు వస్తున్నాయి. దీనికితోడు రిజిస్ట్రార్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ అవి ఎక్కడా కనిపించటం లేదు. వాస్తవానికి ఒక రిజిస్ట్రేషన్‌కు ప్రభుత్వం రేటు ఎంత ఉంటుందో దానికి రెట్టింపు మెత్తంలో దస్తావేజు లేఖరులు వసూలు చేస్తున్నారు. ఇందులో క్రింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకూ వాటాలున్నాయన్న ఆరోపణ లు ఉన్నాయి. వివాహ రిజిస్ట్రేషన్, వాల్యువేషన్ సర్టిఫికేట్ల కోసం వచ్చిన వారి నుండి అధికంగా వసూలు చేస్తు పట్టుబడ్డ దాఖలాలు ఉన్నాయి. కాబట్టి అధికారులు రిజిస్ట్రేషన్ ఆఫీసులై నిఘా పెంచి కఠిన చర్యలు తీసుకోవా లని ప్రజలు కోరుతున్నారు.

బయట వెండర్ల చేతివాటం..

జంటనగరా ల్లోని దాదాపు అన్ని సెంటర్లలో నూ పదులసంఖ్యలో స్టాంప్ వెండర్లున్నారు. వారిపై తగిన కంట్రోల్ లేక ఇస్టానుసారం వారు అధిక రేట్లకు అమ్ముతున్నారు. కాకపోతే దానికి " కొరత" అనే ఊతపదాన్ని జోడిస్తున్నారు. స్టాంపు పేపర్లంటే ముద్ర వేసిన శాసనంగా భావిస్తారు. వీటిని బాండ్ అ ని పేపర్లు అని వ్యవహారికభాషలో పిలుస్తుంటారు. బాండ్ అంటే బద్దులమైనట్లు అంగీకరించడం. ఏవైనా లావాదేవీలు ఆపత్రాలపై రాసుకుంటే చట్ట బద్ధత దక్కుతుంది. వివాదాలు ఉత్పన్నమైనప్పుడు అవి కీలకమవుతాయి. న్యాయస్థానాల్లోనూ సాక్ష్యాలుగా ఉపయోగపడుతాయి. అందుకే భూములు, స్థలాలు, ఇళ్లు, ప్లాట్లు రుణాలు, అద్దె ఒప్పందాలు వంటి ఒకరి నుంచి మరొకరికి మార్పిడి ఇతర లేదా అనేక సందర్భాల్లో వీటిని విరి విగా వాడతారు. సాధారణ ప్రజల నుంచి సంపన్నుల దాకా అందరికి స్టాంప్ పేపర్లు అవసరమవుతాయి. మన మహానగరంలో రోజుకు లక్షల్లో ఈస్టాంప్ పేపర్ల ఖరీదు జరగుతుంది. నిజానికి వాటిని సబ్‌రిజిస్ట్రార్ (ఎస్‌ఆర్) లేదా జిల్లా రిజి స్ట్రార్(డిఆర్) ఆఫీసుల్లో పొందవచ్చు. చాలా మంది వెండర్లు (విక్రేత)లను ఆశ్రయిస్తుంటారు. సరిగా దీన్ని అసరాతో విలువకంటే అధికంగా డబ్బులు లాగుతున్నారు. స్టాంప్ పత్రాలపై ఉండే ధరతోనే అమ్మాలి వారికి కమీషన్ ఇస్తుంది సంబంధితశాఖ. కానీ వెంబర్లు ఎవరూ వీటిని పట్టించుకోవడం లేదు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతకు తిలోదకాలు

నాణ్యతలేమితో శిథిలమైన మ్యాన్‌హోల్ నిర్మాణం

నిజాంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు చోట్ల చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా గుత్తేదారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్న అధికారులు గాని ప్రజాప్రతినిధులు పట్టించకోక పపోడం పలు అనుమానాలు తావిస్తోంది. బండారి లేవుట్‌లో ఇటీవల వేసిన మ్యాన్‌హోల్స్ మూడు రోజులు గడవకముందే శిథిలావస్తకు చేరుకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే కాలనీలో వేసిన చోటనే పదేపదే వేస్తున్నారే గాని నాణ్యత ప్రమాణాలను ఏనాడు పరిశీలించకపోవడం హాస్యాస్పదం. గుత్తేదారులతో అధికారులు కుమ్మక్కై ప్రజా ధనాన్ని జలగల్లాగా పీలుస్తున్నట్లు ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. అదే విధంగా తుర్క చెరువులో డ్రైనేజీ కలవడం ద్వారా దోమలు విజృంభించడంతో పాటు పరిసరాలు తీవ్రదుర్గంధంతో వెలువడుతుంది. దీంతో పరిసర కాలనీల ప్రజలు రోగాల భారీన పడుతున్నారు. తుర్కచెరువు సుందరీకరణ, గుర్రపుడెక్క తొలగింపుపై మూడు సార్లు ప్రారంభోత్సవాలు ప్రకటనలు తప్ప పని మొదలు పెట్టింది లేదు. ప్రారంభోత్సం జరిగి పని మొదలు కాని పక్కన పెడితే, మొదలు పెట్టిన అభివృద్ధి పనుల్లోనైనా కనీసం నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

30న నూతన సచివాలయం ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాం

తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఎసి హెచ్చరిక

సమావేశంలో మాట్లాడుతున్న ఎం.డి.అమానుల్లాఖాన్

సైఫాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ఆటో డ్రైవర్ల సమస్యలను సిఎం కెసిఆర్ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా ఈ నెల 30న నూతన సచివాలయం ప్రారంభోత్సవాన్ని ఆటో డ్రైవర్లు అడ్డు కుంటారని తెలంగాణ ఆటో డ్రైవర్స్ జెఎసి హెచ్చ రించింది. 'కెసిఆర్ హటావో-పోలీస్ జులం సే బచావో' అనే నినాదంతో ఆటో డ్రైవర్లు ఉద్యమిస్తారని జెఎసి కన్వీనర్ ఎం.డి.అమానుల్లాఖాన్ చెప్పారు. శుక్రవారం ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల తుకారాంగేటు పోలీ సులు చిరంజీవి అనే ఆటో డ్రైవర్‌ను చితకబాధడంతో అతను చనిపోవడం జరిగిందని, ఆయన చావుకు కారణ మైన పోలీసులను తక్షణమే ఉద్యోగాల నుంచి తొలగిం చాలని, అతని కుటుంబానికి 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాల ని, ప్రతి పోలీస్ స్టేషన్‌లో సిసిటివిఎస్ కెమె రాలను సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేయా లని డిమాండ్ చేశారు.

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బలగం సినిమా

ప్రముఖకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

బలగం సినీబృందానికి సన్మానం చేస్తున్న నారాయణమూర్తి, మామిడిహరికృష్ణ.

రవీంద్రభారతి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బలగం సినిమా అని, ఇది అధునాతన జీవనశైలిపై సంధించిన చలనచిత్ర మహాస్త్రమని తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ, సీల్‌వెల్ కార్పొరేషన్, కె.వి.ఎల్. ఫౌండేషన్‌ల సౌజన్యంతో ప్రాజిక ఫౌండేషన్, ప్రాజ్ఞిక ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో జరిగిన 'బలగం' అకృతికి-తెలంగాణ సంస్కృతికి అభినందన సత్కార కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ప్రముఖకవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, ప్రముఖ దర్శకుడు ఆర్.నారాయణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా గోరటి వెంకన్న, నారాయణమూర్తిలు విశిష్ట అతిథులు డా. మామిడి హరికృష్ణ, దైవజ్ఞశర్మ, వెంకట్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులతో కలిసి బలగం సినిమాలో నటించిన కేతిరి సుధాకర్‌రెడ్డి-కొమురయ్య; జయరామ్-అయిలయ్య; ప్రముఖ గీత రచయిత వడ్డేపల్లి కృష్ణ; మధు-మొగిలయ్య; రూపాలక్ష్మి-లచ్చవ్వ తదితరులను ఘనంగా సత్కరించి సినిమా ప్రతీఒక్కరూ అత్యంత అద్భుతంగా నటించి ఆయా పాత్రలకే ప్రాణంపోసి జీవించి ప్రేక్షకులను మెప్పించి, ఒప్పించి ఎంతగానో ఆకట్టుకొని ఆలోచింపజేశారని, ఇలాంటి సినిమాలు మరిన్ని రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని యావత్ సినిమా యూనిట్ కృషిని కొనియాడారు.

చికిత్స పొందుతూ వలస కార్మికుడి మృతి

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు ప్లైబోర్డు తలపై పడడంతో వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఓ వలస కార్మికుడు మృతిచెందిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిస్సాలోని కేంద్రపార ప్రాంతానికి చెందిన జ్ఞానేశ్వర్ మహంతి (48) జీవనోపాధి కోసం నగరానికి వలస వచ్చి కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లిలోని ఓ కన్‌స్ట్రక్షన్స్‌లో కూలీ పనులు చేసుకుంటూ ఉపాధి పొందుతున్నాడు. ఈక్రమంలో ఈనెల 23న జ్ఞానేశ్వర్ పనిలో భాగంగా రెయిలింగ్‌లో కాంక్రీట్ నింపుతుండగా ప్రమాదశాత్తు ప్లైబోర్డు తలపై పడడంతో తీవ్రగాయాలైయ్యాయి. గమనించిన తోటి కార్మికులు చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు.

వైన్స్‌ను తొలగించాలని లోకాయుక్తను ఆశ్రయించిన స్థానికులు

ఎస్‌పిఆర్‌హిల్స్‌లో సోనీ కాకతీయ వైన్స్‌ను తొలగించాలని లోకయుక్తా ఇన్వెస్టివెస్టిగేషన్ అధికారి మాత్యూకు విన్నవిస్తున్న స్థానికులు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : రహ్మత్‌నగర్ పరిధిలోని ఎస్‌పిఆర్‌హిల్స్ సోని కాకతీయ వైన్స్‌ను అక్కడినుంచి తరలించాలని స్థానికంగా ప్రజలు లోకయుక్తాను ఆశ్రయించగా అందుకు సంబంధించి ఎక్సైజ్, లోకాయుక్త నుంచి శుక్రవారం వైన్స్‌ను పరిశీలించారు. ఈప్రాంతంలో దాదాపు 11ఏళ్ల నుంచి మద్యం దుకాణం ఈపరిసరాలలోనే ఉండటంతో స్థానికంగా ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.మందుబాబులు ఇష్టానుసారంగా రోడ్లపైనే మద్యం సేవించడం రోడ్లకు అడ్డుగా వాహనాలను నిలపడం ప్రతిరోజు అర్థరాత్రి వరకు మందుబాబుల గొడవలతో ఆప్రాంతం అంతా ఇబ్బందికరంగా తయారైంది. స్థానిక బస్తీవాసులతో పాటు వాహనాదారులు కూడా పలుమార్లు ఈ మద్యం దుకాణంపై ఫిర్యాదులు చేశారు. ప్రతి రోజు ఈమద్యం దుకాణం వద్ద ఏదోఒక గొడవ జరుగుతూనే ఉంటుంది. స్థానికులు లోకాయుక్తాను ఆశ్రయించగా అందుకు సంబంధించి విచారణ అధికారి ఇనిస్టిట్యూషన్ ఆఫ్ లోకాయుక్త ఆఫ్ తెలంగాణ స్టేట్ మాత్యుతో పాటు జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ వాసుదేవరావుతో కలిసి వైన్స్‌ను అక్కడ పరిసరాలను పరిశీలించి స్థానికంగా ప్రజలను వారు ఎదుర్కొన్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వైన్స్ లోపల మద్యం బాటిళ్లను సైతం పరిశీలించారు. ఈప్రాంతం వెనుకబడిన ప్రాంతంగా పేదలు అధికంగా ఉండటంతో తక్కువ దరకే దొరికే మద్యం మాత్రమే అధికంగా అమ్ముడు పోతుందని ధరలు ఎక్కువగా ఉన్న మధ్యం బాటిల్లు దుమ్ముతో ఉండిపోయాయని అధికారులు గుర్తించారు. అదేవిధంగా షాప్‌కి ఎదురుగా గోడాంలో ఖాలీ మద్యం సీసాలు, అట్టా డబ్బాలు, నిల్వ ఉంచారని అక్కడే మద్యం సేవిస్తూ సిగరెట్లు కాల్చడం వలన గతంలో అగ్నిప్రమాదం కూడా చోటు చేసుకున్నట్లు గుర్తించారు. అదేవిధంగా అక్కడే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చెత్త పడవేయడం మందు బాబులు మూత్ర విసర్జన చేయడంతో రహదారి వెంబడి దుర్వసన తో పాటు ఆప్రాంతం అంతా పారిశుధ్యంతో నిండిపోయింది. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని మద్యం దుకాణంని లైసెన్స్ నవంబర్ 2023 వరకు ఉందని రాబోయే రోజుల్లో ఇక్కడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మద్యం దుకాణం ఇక్కడ ఏర్పాటు చేయకుండా చూడాలని స్థానికులు అధికారులను కోరారు.

కలుషిత నీరు సరఫరాలో అధికారుల దిద్దుబాటు చర్యలు

- చింతబావి బస్తీలో నెలకొన్న కలుషిత నీటి సమస్య ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్
- కలుషిత నీటి సమస్యకు కారణమైన ఓ ఇంటి డ్రైనేజీ, మంచి నీటి కనెక్షన్‌ను కట్ చేసిన జలమండలి అధికారులు

కలుషిత నీటి సమస్య ప్రాంతాల్లో పర్యటించిన డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్, అధికారులు

మెట్టుగూడ, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: మెట్టుగూడ చింతబావి బస్తీలో నెలకొన్న మంచీనీటి పైపులైన్ సమస్య పరిష్కారాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నారు. ఎట్టకేలకు మంచీనీటిలో డ్రైనేజీ నీరు కలిసి అస్వస్థతకు గురైన ప్రాంతా ల్లో పర్యటించి పర్యవేక్షించారు. ఓ ఇంటి నుంచి వస్తున్న మురుగు నీటిలో కలిసి సరఫరా అయిన మంచినీటిని తాగడం వల్లనే పలువురు అస్వస్థతకు గురయ్యారని తేల్చారు. వెంటనే సదరు ఇంటి యజమానిని పిలిపించి డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్‌ను కట్ చేయించారు. సదరు ఇంటి డ్రైనేజీ, మంచీనీటి కనెక్షన్ వద్ద పొల్యూషన్ మిషన్ ద్వార సమస్యను గుర్తించారు. జలమండలి ఆపరేషన్స్ డైరెక్టర్ కృష్ణ, సీజీఎం రఘు జీఎం రమణారెడ్డి, డీజీఎంలు సరిత, కృష్ణ, మేనేజర్ నిఖితతో పాటు స్థానిక కార్పోరేటర్లు రాసూరి సునిత, సామల హేమ సమస్య నెలకొన్న ప్రాంతంలో పర్యటించి కలుషిత నీటిని గుర్తించే ఆధునాతన మిషన్ ద్వార సమస్యను గుర్తించారు. రేపటి నుంచి యదావిదిగా మంచినీటిని సరఫరా చేయనున్నట్లు వారు వెల్లడించారు.

సమస్య నెలకొన్న ప్రాంతాల్లో పర్యటించి అధికారులకు పలు సూచనలు చేసిన డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

మెట్టుగూడ చింతబావి బస్తీలో కలుషిత నీటి తాగి అస్వస్థతకు గురైన ప్రాంతంలో డిప్యూటీ స్ప

సౌదీలో కూల్చి వేసిన బీబీ ఫాతిమా సమాధిని తిరిగి నిర్మించాలి

ధర్నా చేస్తున్న ఆల్ బకీ నేతలు

ధర్నాచౌక్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త: సౌదీలోని మదీనాలో 1925లో కూల్చివేసిన బీబీ ఫాతిమా సమాధిని తిరిగి పున:నిర్మాణం చేయాలని ఆల్ బకీ నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆల్ బకీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ ప్రొఫెట్ మహ్మద్ కుమార్తె అయిన బీబీ ఫాతిమా సమాధిని కూల్చివేసి వంద సంవత్సరాలు పూర్తి అవుతోందని, దీనిని తిరిగి నిర్మించాలని ప్రపంచ వ్యాప్తంగా మౌలానాలు డిమాండ్ చేస్తున్నప్పటికీ అక్కడ ప్రభుత్వం ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని అన్నారు. భారత దేశంలోని ప్రభుత్వాలు కూడా ఫాతిమా సమాధి నిర్మాణం చేసే విధంగా సౌదీ ప్రభుత్వంపై వత్తిడి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా రిజాబ్ భాఠా, వషీద్ అస్రన్‌ఖాన్, అబ్దుల్ హమీద్ రహమాని, మౌలానా కామ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకట్‌రెడ్డి, కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని అంబేద్కర్‌నగర్‌లో 8 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న మంచినీటి పైప్‌లైన్ పనులకు అంబేద్కర్ కమ్యూనిటిహాల్ వద్ద అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పోరేటర్ పద్మావెంకట్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆ కాలనీలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్‌పేట నియోజవర్గంలో మంచినీటి సమస్యను పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు మంత్రి కెటిఆర్ సహకారంతో అన్ని ప్రాంతాలలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తున్నామని చెప్పా రు. ఈ కార్యక్రమంలో అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి : కొంతం దీపిక

విద్యార్థులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న కొంతం దీపిక

కంటోన్మెంట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: వేసవి దినాల్లో విద్యార్థులు సమయాన్ని వృధా చేయకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సూచించారు. శుక్రవారం మోండా డివిజన్‌లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సెలవు దినాలు ప్రకటించడంతో వారు వేసవిలో క్రీడలపై ఆసక్తి చూపాలని క్రీడా పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భాగ్యశ్రీ, కొంతం నరేశ్, విశాల్, వినేయ్, యాదగిరి, సురేశ్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రికెట్, బాస్కెట్ బాల్, సి ఫ్రిపింగ్,షెటిల్ క్రీడా పరికరాలను ఉచితంగా అందజేశారు.

సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి: కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి

పనులను పరిశీలిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

దుండిగల్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 16వ వార్డులోని శుక్రవారం స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈసంద ర్భంగా స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడం తో పాటు నూతనం చేపట్టిన డ్రైనేజీ పనులను పరిశీలించారు. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్న క్రమంలో మంచినీటి పైపులైన్ దెబ్బతినడంతో తన స్వంత ఖర్చులు రూ,30వేల రూపాయలతో నూతన మంచి నీటీ పైపులైన్ ఏర్పాటు చేయించడం జరిగింది. శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల రహిత వార్డుగా తీర్చిదిద్దడమై లక్ష్యంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డుకమిటి ఉపాధ్యక్షులు మన్నే శేఖర్, సురేష్‌యాదవ్, మల్లారెడ్డి పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కు పంపిణీ

దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 16వ వార్డుకు చెందిన బాలగారి మాధవికి తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసని కల్యా ణలక్ష్మీ చెక్కును శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదింటి ఆడిబిడ్డలకు పెళ్ళిలు భారం కావద్దనే ఆలోచనతో సిఎం కెసిఆర్ కల్యాణలక్ష్మీ, షాదిమూ బారక్ పథకాలను తీసుకువచ్చారన్నారు. అర్హులైన వారు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మన్నేశేఖర్, తలారి సత్యనారాయణ, రామక్రిష్ణ, మల్లేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

దారుషిఫాలో 30న మన్‌కీ బాత్ కార్యక్రమం

చార్మినార్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : చార్మినార్ నియోజకవర్గం పరిధిలోని దారుషిఫా మైదానంలో ఈ నెల 30వ తేదీన మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మాజీ బిజెపి మైనార్టీ అధికార ప్రతినిధి మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ తెలిపారు.దారుషిఫా మైదానంలో పెద్ద స్క్రీన్‌ను ఏర్పాటు చేస్తున్నామని,ప్రధానమంత్రి నరేంద్రమోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం స్క్రీన్‌లో ప్రచారం అవుతుందని ఆయన తెలియజేశారు.

డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

డివిజన్‌లో పర్యటిస్తూ ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్

బేగంపేట ఏప్రిల్ 28, ప్రభాత వార్త : డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా సత్వరమే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రాంగోపాల్‌పేట కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు.శుక్రవారం కార్పోరేటర్ సుచిత్రా శ్రీకాంత్ రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో పర్యటించారు.మేకల బండ ప్రాంతంలో తాగునీటి సరఫరా, మురుగునీటి సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకురాగా స్పందించిన సుచిత్రా ఆ విషయాన్ని అక్కడి నుంచే వాటర్ వర్క్స్ మేనేజర్ సంధ్యతో ఫోన్‌లో వివరించారు. బాటనీ స్కూలు ప్రాంతంలో గత కొద్ది రోజులుగా అసంపూర్తిగా ఉన్న రోడ్డు సమస్య డీఈ సంతోష్‌కుమార్ దృష్టికి తీసికెళ్లారు. నల్లగుట్ట చుట్టల బస్తీ సమీపంలోని నాలాల్లో పేరుకు పోయిన వ్యర్థాలు, పూడిక తీత పనులను కార్పోరేటర్ సమీక్షించారు. ఈ సందర్భంగా సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ స్థానికంగా ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను వెంటనే ఆయా శాఖాధికారుల దృష్టికి తీసుకు పోయి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆమె తెలియజేసారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తాం : లాస్య నందిత

రెజిమెంటల్ బజార్‌లో సమస్యలు తెలుసుకుంటున్న లాస్య నందిత

అడ్డగుట్ట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఎమ్మెల్యే సాయన్న నిధులతో మంజూరైన అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగకుండా సంబంధిత అధికారులు, ఇంజనీర్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు లాస్య నందిత, నివేదితలు సూచించారు. శుక్రవారం మోండా డివిజన్‌లోని రెజిమెంటల్ బజార్, చీపురు బస్తీ, సెంట్‌ప్రాన్సీస్ స్కూల్, రెజిమెంటల్ బజార్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న డ్రైనేజీ, మంచినీరు, రోడ్ల మరమ్మత్తు పనులను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా లాస్య మాట్లాడుతూ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన తండ్రి ఎమ్మెల్యే సాయన్న అడుగు జాడల్లో పని చేస్తానని బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, బిఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణకుమార్, సందీప్, నాగినేని సరిత,భవానీ, రాము, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

30న రాష్ట్ర బిసి న్యాయవాదుల మహాసభ

నాంపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : హైకోర్టు బిసి అడ్వకేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10గంటలనుడి రాష్ట్ర బిసి న్యాయవాదుల మహాసభ నిర్వహించనున్నట్లు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని కోర్టులలో ప్రాక్టీస్ చేస్తున్న బిసి అడ్వకేట్స్ పాల్గొనాలని, శుక్రవారం హైకోర్టు బిసి అడ్వకేట్స్ కోర్ కమిటీ సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య, అడ్వకేట్స్ ఎస్.విజయప్రశాంత్, ఎన్.శ్రీనివాస్‌యాదవ్, బి.కృష్ణ, ఆర్.నాగేశ్వరరావు, జక్కం వంశీ కృష్ణ, రాఘవేంద్ర తదితరులతోపాటు గుజ్జకృష్ణ పాల్గొన్నారు. హైకోర్టు, సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలలో బిసి, ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్ కోటా ప్రవేశపెట్టాలని, జూనియర్ బిసి అడ్వకేట్‌కు నెలకు 20వేల స్టైఫండ్ మంజూరు చేయాలని, ప్రతీ అడ్వకేట్‌కు 250 గజాల ప్రభుత్వ స్థలం, ఇళ్లపట్టాలు మంజూరు చేయాలని, అడ్వకేట్‌లకు కుటుంబసభ్యులతో ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ మహాసభలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బిసి అడ్వకేట్స్ అందరూ తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

వేసవి శిక్షణ శిబిరాలలో పాల్గొన్న బాలికలు

చార్మినార్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహద పడతాయని అశ్రిత రెయిన్‌బో హోం ప్రొగ్రామ్ కోఆర్డినేటర వి.పర్వతాలు అన్నారు.వేసవి కాలం సందర్భంగా దూద్‌బౌలి అశ్రిత్ రెయిన్‌బో హోం ఆధ్వర్యంలో హోంకు చెందిన బాలికలకు వేసవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలకు సెలవులు కావటంతో కంప్యూటర్,యోగ,కరాటే, డాన్స్,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌తో పాటు పలు రకాల క్రీడలను బాలికలకు వేసవి శిక్షణ శిబిరాలలో నేర్పుతున్నామని తెలిపారు.నిత్యం క్రీడలు ఆడటం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటామని ఆయన తెలియజేశారు.

వర్షాకాలాన్ని దృష్టిలోఉంచుకుని వరదనీరు నిలవకుండా చర్యలు

కార్పోరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గాంధీనగర్ డివిజన్ పరిధిలో ఎక్కడా వరదనీరు నిలువకుండా ఉండడానికి చర్యలు తీసుకుంటున్నట్లు స్థానిక కార్పోరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. వర్షాకాలం దృష్ట్యా ముందస్తు చర్యలో భాగంగా కచ్చామోరీ(డీసిల్టి)లోని చెత్తా, మట్టిని తొలగింపు పనులను జిహెచ్ఎంసి ద్వారా చేపట్టడం ప్రారంభమైందన్నారు. శుక్రవారం డివిజన్‌లోని కెనరాబ్యాంక్ లేన్ వద్ద జరుగుతున్న డీసిల్ట్ పనులను బిజెపి నగర నేత ఎ.వినయకుమార్, జిహెచ్ఎంసి డీఈ సన్నీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేష్‌లతో కలిసి పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కార్పోరేటర్ కోరారు. కార్యక్రమంలో బిజెపి నేతలు ఎం.ఉమేశ్, బాలస్వామి, లక్ష్మణ్‌యాదవ్, మహమూద్, చిప్స్ రాజు, ధన్‌రాజ్, డేవిడ్, వేణు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాలాల అభివృద్ధికి రూ.20 కోట్లు విడుదల చేయాలి : మర్రి రాజశేఖర్ రెడ్డి

కంటోన్మెంట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్, ఓల్డ్ బోయిన్‌పల్లి పరిసర ప్రాంతాల్లో ఉన్న వరద నీరు నాలాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖ మంత్రి కేటిఆర్‌కు వినతిపత్రం అందజేశారు. నాలాల అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు విడుల చేస్తామని మంత్రి కేటిఆర్ సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. అదే విధంగా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టిన మర్రి రాజశేఖర్ రెడ్డి చేపడుతున్న పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినందుకు మంత్రి కేటిఆర్ రాజశేఖర్ రెడ్డిని అభినందించారు. ఇటీవల నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు, జెండా పండుగలపై అనూహ్యస్పందన రావడంతో రాజశేఖర్ రెడ్డిని అభినందించారు.

భవానీ శివ సాయి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవానికి ఆహ్వానం

చార్మినార్ జోనల్ కమిషనర్ అశోక్ సామ్రాట్‌కు నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : బద్వేల్ భగవత్‌గూడలోని శ్రీ భవానీ శివసాయి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాలు మే నెల 5,6,7 తేదీలలో జరగనున్నాయి. శ్రీ భవానీ శివసాయి ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం కార్యక్రమాలలో పాల్గొనాలని కోరుతూ జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ కమిషనర్ సామ్రాట్ అశోక్‌కు శుక్రవారం రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్,దేవాలయం కమిటి ప్రతినిధులు డి.రాజ్ కుమార్ యాదవ్,డి.శివకుమార్ యాదవ్,అనిల్ కుమార్ యాదవ్, డి.దయాకర్ యాదవ్‌లు కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

రేపు వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి కార్యక్రమాన్ని అంగరంగ వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగారపు రమేశ్, చేపూరి లక్ష్మణ్, కోశాధికారి చిట్టిమళ్ల శ్రీనివాస్ వివరించారు. 30న వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో ఈ ఉత్సవం జరుగుతుందని, సంపూర్ణ పూస సామాగ్రి సంఘం ఏర్పాటు చేస్తుందని, పూజా కార్యక్రమం అన్న సంతర్పణ కార్యక్రమం ఉంటుందని వివరించారు. సంఘం కార్యవర్గసభ్యులు, ప్రతినిధులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

ప్రతి ఒక్కరు ఓటుహక్కును కలిగి ఉండాలి

ఓటర్ ఎన్‌రోల్‌మేంట్ కోసం శిబిరాన్ని ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ నేతలు

సికింద్రాబాద్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ఓటుహక్కును కలిగి ఉండడం, వినియోగించుకోవడం, భారత పౌరులుగా మన ప్రథమ కర్తవ్యమని బీఆర్ఎస్ బన్సీలాల్‌పేట్ డివిజన్ అధ్యక్షుడు ఎల్. వెంకటేషన్ రాజు తెలిపారు. డివిజన్‌లోని ఐడీహెచ్ కాలనీలో ఓటర్ ఎన్‌రోల్‌మెంట్ శిబిరాన్ని ఏర్పాటు జరిపి కొత్త ఓటర్ల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటుహక్కును కల్పించుకోవాలన్నారు. ఓటర్లు ఓటర్‌లిస్ట్‌లో తమ ఓటుహక్కు ఉందోలేదో పరిశీలిచుకోవడంతో పాటు పేర్లులేని వారు కొత్తగా ఓటుహక్కను కల్పించుకోవడం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యాక్రమంలో బీఆర్ఎస్ నేతలు, కార్యాకర్తలు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుంది : ఎమ్మెల్యే మాధవరం

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణారావు

మూసాపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చే చర్యలు తీసుకోవడం ముదావహమని, ఉదాసీన్ మఠం వారి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కూకట్‌పల్లి నియోజకవర్గం ఒక అత్యద్భుత ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని అనండంలో సందేహంలేదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం కూకట్‌పల్లిలోని ఉదాసీన్ మఠవారి ఆధ్వర్యంలో మే 5వ తేదీన జరగబోవు సంత్‌నివాస్ వేద పాఠశాల, యజ్ఞశాల, గోశాల అలాగే భూమిపూజ శంకుస్థాపన కార్యక్రమాలకు సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రంలో మఠానికి సంబంధించిన రామకృష్ణ పాల్గొన్నారు. అనం తరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదాసీన్ మఠం వారు కూకట్‌పల్లిలోని 540 ఎకరాల విస్తీర్ణం గల స్థలంలో ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి పూనుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పోరేటర్ పగుడాల బాబురావు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, సిఐ సురేందర్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ శంకర్‌యాదవ్‌కు సన్మానం

బేగంబజార్, ఏప్రిల్ 28ప్రభాతవార్త: గోషామహల్ నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను నిరంతరం కృషి చేస్తున్నట్లు గ్రేటర్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ బిజెపి ఫ్లోర్‌లీడర్ గొంటిశంకర్‌యాదవ్ తెలిపారు. ఈమేరకు శుక్రవారం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ జి.శంకర్ యాదవ్‌ను నియోజకవర్గంలోని వివిధ సంఘాలు,బిజెపి నాయకులు,అభిమానులు తరలి వచ్చిశాలువ కప్పి సన్మానించారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కట్టరమేష్‌ముదిరాజ్,ఎస్.శంకర్‌యాదవ్,మహేష్‌వర్మ,వెంకటేష్,గబ్బర్‌యాదవ్,అభిమానులు పాల్గొన్నారు.

సమస్యలపై పాదయాత్ర

కాలనీలో పర్యటిస్తున్న సురేష్‌రెడ్డి

జీడిమెట్ల, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ పరిధి జీవన్‌జ్యోతినగర్‌లో శుక్రవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి బస్తీ కమిటి సభ్యులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని ప్రతి గల్లీ తిరిగి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈసందర్భంగా డ్రైనేజీ సమస్య వేధిస్తున్నట్లు ఆయన దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరిస్తానని హామిని చ్చారు. కార్యక్రమంలో కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.

పార్కుల సుందరీకరణకు నిధులు కెటాయించాలి

గాయత్రినగర్ సున్నంచెరువు పార్కులో పర్యటిస్తున్న కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 28, ప్రభాతవార్త : డివిజన్ పరిధిలోని కాలనీలలో ఉన్న పార్కులను సుందరీకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమయ్యే విధంగా నిదులు కేటాయించి పనులు చేపట్టడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు.గాయత్రి నగర్‌లోని పార్కులను అదికారులతో కలిసి పర్యటించారు. పార్కుల్లో ఎలాంటి వసతులు కల్పించాలి వాటికి సబందించిన పూర్తివివరాలను అదికారులకు సూచించారు. ఇండోర్ స్టేడియం పార్కులో వాచ్‌మెన్ గది నిర్మించాలని, కార్యాలయం ఏర్పాటు చేయాలని, మూత్రశాలలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా సున్నంచెరువు పార్కులో పార్కు చుట్టు ప్రహారి గోడను ఎత్తు పెంచాలని, వాకింగ్ ట్రాక్ పునరుద్దరించాలని, దీనితో పాటు గ్రిల్స్‌లను ఏర్పాటుచేయాలని, మొక్కలకు నీరు పోసే విధంగా బోరు ఏర్పాటుచేయలని, పిల్లలు ఆడుకోవడానికి ఆటవస్తువులను ఏర్పాటుచేయాలని, అదేవిధంగా వాటర్ ట్యాంకు పార్కులో వాకింగ్ ట్రాక్‌తో పాటు చుట్టు ప్రహారి గోడ ఎత్తు పెంచడం, పిల్లలు ఆడుకోవడాఇకి ఆటవస్తులను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. గుర్తించిన సమస్యలన్నింటిని తొందరలోనే పూర్తిచేస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నియోజకర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డియి ఆనంద్, ఏయి రంజిత్, కాలనీ అధ్యక్షులు సంజీవరెడ్డి, శ్రీనువాస్, హనుమంతు నాయుడు, జితేందర్, యోగిరాజు స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నింటిని నెరవేరుస్తున్నాము : మహేందర్‌గౌడ్

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కిస్మత్‌పూర్‌లో నిర్మితమవుతున్న కమ్యూనిటీహాల్ పనులు పరిశీలిస్తున్న మేయర్, కమిషనర్

నార్సింగి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తున్నామని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం కార్పోరేషన్‌లోని 22.వ,వార్డులో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్ పనులను కమీషనర్ వేణు గోపాల్‌రెడ్డితో కలిసి మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజీ పడడం లేదని, పది కాలాల పాటు ప్రజలకు ఉపయోగపడేలా, పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని, మంచినీరు, భూగర్భ డ్రైనేజీ, వీధి దీపాలు, సీసీ రోడ్లు, పార్కులు, స్మశాన వాటికలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణం వంటి వాటికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ డిప్యూటీ ఇంజనీర్ సంజీవ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు మలాకి రత్నం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి : శ్రీనివాస్

గౌరవ వేతనం కోసం సమావేశమైన గండిపేట మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

నార్సింగి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త : ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలని గండిపేట్ మండల రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యం.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం హైదర్షాకోట్‌లో మండల రేషన్ డీలర్లంతా కలిసి సమావేశమయ్యారు. అన్ని సంఘాల ప్రతినిధులు కలిసి జాయింట్ యాక్షన్ కమిటీ(జెఎసి)గా ఏర్పాటయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, షాపులు నడిపించుకోలేక, షాపుల అద్దెలు కట్టలేక అవస్థలు పడుతున్నారని తెలిపారు. గౌరవ వేతనం వచ్చేంత వరకు జేఎసి తరుపున ఐక్యంగా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గండిపేట మండల ప్రధాన కార్యదర్శి హేమ, ఉపాధ్యక్షులు సుమన్ కుమార్, కార్యదర్శి నాగన్న, కోశాధికారి వేణు పాల్గొన్నారు.

పలు గ్రంథకర్త భాషాభిమాని మాడపాటి హనుమంతరావు

ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్

చిక్కడపల్లి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: తెలుగు భాష పట్ల అభిమానంతో తెలంగాణలో ఆంధ్రోద్యమం గ్రంథ రచనతో పాటు ఉర్దూ, ఇంగ్లీష్ భాషా గ్రంథాలను తెలుగులోకి అనువధించిన బహుగ్రంథ కర్త మాడపాటి హనుమంతరావు అని రాష్ట్ర శాస

నాటకాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయి

రంగస్థల నటులు టి.రాజబాబును సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మధుసూధనాచారి

ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

బేగంపేట ఏప్రిల్ 28,ప్రభాతవార్త : రంగస్థల నాటకాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయని తెలంగాణా మాజీ సభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి అన్నారు. శుక్రవారం బేగంపేట లోని కుందన్‌బాగ్‌లో ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో తెలుగు నాటర రంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ రంగస్థల నటుడు టి.రాజబాబు అభి నందన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మధుసూధనా చారి మాట్లాడుతూ సురభి నాటకాలు అంటే తనకెంతో ఇష్టమన్నారు.నాటక రంగంలో ఉన్న కళాకారుల జీవితాల్లో ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ వారు స్టేజిపై ఉన్నంత సేపు ప్రేక్షకులను రంజింపజేసేందుకు ప్రయత్నిస్తారని అన్నారు.నాటకం కోసం తమ సర్వస్వం ధారపోసే ఎందరో కళాకారులు ఉన్నారని వారి కృషి వల్లనే నాటక రంగం బతికి ఉందని ఆయన కొనియాడారు.వారు ప్రజల నుంచి కోరుకునేది వారి ప్రశంసలే అన్నారు.నటుడు రాజబాబు నల భై ఐదు సంవత్సరాలుగా నాటక రంగానికి అంకితం అయ్యారంటూ ప్రశంసించారు.

విద్యార్థు లు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి : మధుకర్ నాయక్

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో వేసవి క్రీడా శిక్షణా శిబిరాల బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్, బోర్డు మెంబర్ రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: వేసవి సెలవుల్లో విద్యార్థులు వేసవి తమ విలువైన సమయాన్ని వృధా చేయకుండా ఈ నెల 30 నుంచి కంటోన్మెంట్‌లోని ఆయా క్రీడా మైదానాల్లో ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నామని బోర్డు సిఈఓ డి.మధుకర్ నాయక్, సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణలు తెలి పారు. శుక్రవారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మట్ పోర్ట్, బోయిన్‌పల్లి, తిరు మలగిరి, బొల్లారంలోని ప్లే గ్రౌండ్‌ల లో ఫుట్‌బాల్, వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బాస్కెట్ బాల్, టెన్నీస్ వంటి వివిధ క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు 45 రోజుల పాటు ఉచిత క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపరిండెంట్ ఎం.దేవేందర్, ఇన్‌స్పెక్టర్ ఆకుల మహేందర్, చౌకత్ అలీ పాల్గొన్నారు.

పార్థివాడలో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్

అప్జల్‌గంజ్, ఏప్రిల్ 28ప్రభాతవార్త: ప్రజలకు అందుబాటులో ప్రజా సమస్యల పరిష్కారానికి మజ్లీస్ పార్టీ చిత్త శుద్ధితో పనిచేస్తుందని పురానాపూల్ డివిజన్ మజ్లీస్ కార్పొరేటర్ సున్నంరాజ్‌మోహన్ తెలిపారు. శుక్రవారం పురానాపూల్ డివిజన్ పరిధిలోని పార్థివాడ బస్తీలో పాదయాత్ర చేసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీల్లో నెలకొన్న సమస్యలను దాదాపు 18 సంవత్సరాల కాలంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మజ్లీస్ నాయకులు శ్రీనివాస్,స్థానిక బస్తీవాసులు ఎస్.మున్నా,అనిల్,దినేష్ పాల్గొన్నారు.

ఒయు ఇంజనీరింగ్ కళాశాలో ఆకట్టుకున్న అంతర్జాతీయ సదస్సు

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న నారాయణ మూర్తి, ప్రొ.లింబాద్రి, విసి. ప్రొ.రవీందర్

తార్నాక, ఏప్రిల్ 28 ప్రభాతవార్త: ఆధునిక టెక్నాలజీని వాడుకొని విధ్యార్థులు ఎప్పటికప్పుడు అప్‌టేడ్ కావాలని డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ బీహెచ్‌వీఎస్ నారాయణ మూర్తి పేర్కొన్నారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ది ప్రిన్సిపల్,ఫ్యాకల్టీ, స్టాఫ్, స్టూడెంట్స్, అలుమ్నీ ఆద్వర్యంలో శుక్రవారం ఒ.యూ ఇంజనీరింగ్ కాలేజ్ ఆడిటోరియంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఇంజనీరింగ్ అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిఆర్‌డీఓ డైరెక్టర్ జనరల్ డా. బిహెచ్‌విఎస్ నారాయణ మూర్తి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ప్రాజెక్టులు ఇచ్చేందుకు సందిద్దత వ్యక్తం చేశారు. ఇలాంటి సదస్సులు విధ్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ఉన్నత విధ్యా మండలి చైర్మన్ ప్రొ.ఆర్. లింబాద్రి మాట్లాడుతూ నూతన సాంకేతికతల గురించి తెలుసుకోవాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నిట్ నెం.: 06/EE/Divn.15/Sec'bad Zone/GHMC/2023-24, తేది: 27.04.2023

పనిపేరు: GHMC-SBZ-2023-24 సంవత్సరం కొరకు వివిధ రకాల వాహనాలు మరియు మెషినరీ కొరకు ట్యాంటర్‌ల సరఫరా. (రూ.10.37 లక్షలు). బిడ్ డేరీ తేదీ, సమయం: 05.05.2023 సా.4.00గం. శ్రీనివాస్.శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, సర్కిల్-15, ముషీరాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: 9704456422. సంబంధిత చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, Div-15, SBZ, GHMC, అబిడ్స్. తదుపరి వివరాలు : ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-15, SBZ, GHMC.

DIPR.No.982-PP/CL/Advt/1/2023-24 తేదీ: 28.04.2023

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
నిర్వహణ పనుల 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
GHMC

నిట్ నం. 02/EE-7(4B)/CFZ/GHMC/2023-24. పనిపేరు: క్రమ సంఖ్య 1 నుండి 2. అంచనా వ్యయ (రూ.లక్షలలో): రూ. 74.80 లక్షలు. బిడ్డు సీరరణ ప్రారంభమైన తేది, సమయం : డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 27.04.2023 సా.4.30గం. బిడ్డు సీరరణ చివరి తేది: 01.05.2023 సా.4.30గం. అధికారి పేరు, చిరునామా, సెల్ నం. శ్రీ యు.బస్వరాజ్, EE, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, మున్సిపల్ గ్రౌండ్, చరణ్‌జంగ్ కాలనీ, సంతోష్‌నగర్, హైదరాబాద్. ఫోన్ నం. 7799552216. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సంతోష్‌నగర్ సర్కిల్-7, చార్మినార్ జోన్, హైదరాబాద్ మహానగర పాలక సంస్థ.

DIPR.No.959-PP/CL/Advt/1/2023-24 తేదీ: 28.04.2023

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION HYDERABAD (SOUTH), AT: ERRAGADDA

ABR/CF. No. 242 OF 2022

Between: -

M/s. Suman Chit Fund Pvt. Ltd. ...Disputant

AND

DARPALLY LAKSHMAN & Others ...Opponents

